క్లుప్తంగా...

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

శామీర్‌పేట్: శామీర్‌పేట శామీర్‌పేట సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ సురేందర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ కర్మాలమ్మ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు బొమ్మరాశిపేట గ్రామంతో పాటు పంటపొలాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

అలియాబాద్ సబ్ స్టేషన్ పరిధిలో.

అలియాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలో 33/11 కేవీ ఫీడర్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అలియాబాద్ గ్రామంతో పాటు పంటపొలాలు, పారిశ్రామిక వాడలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

బీరప్ప ఆలయ నిర్మాణానికి భూమి పూజ



మేడ్చల్: మండలంలోని గౌడవెళ్లి గ్రామంలో బీరప్ప ఆలయ నిర్మాణానికి నాయకులు, గ్రామస్తులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ మహేందర్‌రెడ్డి, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలవిజయానందరెడ్డి, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్ గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, నాయకులు శ్రీనివాస్‌రాజు, దయానంద్‌యాదవ్, ఉపసర్పంచ్ పెంటమ్మ, యువ నాయకుడు రాజ్‌గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన




ఘట్‌కేసర్: వెంకటాపూర్‌లో వెంకటాపూర్ నీలిమా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. సర్పంచ్ నిరుడి గీత శ్రీనివాస్‌ముదిరాజ్, ఉప సర్పంచ్ సత్యనారాయణగౌడ్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా 528 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నీలిమా మాట్లాడుతూ వైద్య శిబిరానికి హాజరైన వారు వైద్యం కోసం నీలిమా ఆస్పత్రిలో అడ్మిట్ అయితే బిల్లులో 50 శాతం రాయితీ ఇస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌ముదిరాజ్, శంకర్‌ముదిరాజ్, వేణుగోపాల్‌ముదిరాజ్, వైద్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు పూలమాల



ఘట్‌కేసర్: ప్రబుద్ధ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేడ్కర్‌కు పూలమాల కార్యక్రమంలో భాగంగా ఘట్‌కేసర్ గౌడ సంఘ డైరెక్టర్ మెరుగు నరేష్ ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



కుమార్ (ఫైల్)

మేడ్చల్‌రూరల్: బంధువుల ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుండి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నర్సింహారెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. శామీర్‌పేట్ మండలం యాడారం గ్రామానికి చెందిన వల్లపు కుమార్(40) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈనెల 19న పూడూర్ గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి వెళ్లిన కుమార్ తిరిగి ఇంటికి రాలేదు అతడి కోసం గాలించినా ప్రయోజనం లేకపోవడంతో కుటుంబ సభ్యులు మేడ్చల్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

మేడ్చల్‌రూరల్: పురుగుల మందు తాగి ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని గుబ్బడితాండకు చెందిన సలావత్ బద్యా(65) గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో మనస్తాపం చెందిన అతను ఈ నెల 19న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు అతడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

అందరికీ అందుబాటులోకి ఆక్సిజన్ పార్కు



ఆక్సిజన్ పార్కును ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి



కేవీ రెడ్డి నగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో రూ. 40 లక్షలతో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ పార్కు అందరికీ అందుబాటులోకి వచ్చిందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. టౌన్‌షిప్‌లో ఆక్సిజన్ పార్కును చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అధ్యక్షతన, కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాదరావు ఆధ్వర్యంలో మంత్రి ఆదివారం ప్రారంభించారు. అనంతరం రూ. 30 లక్షల అంచనా వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, మెట్టు బాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, బీఆర్ఎస్ పోచారం మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ల బాలేష్, నాయకులు బద్దం జగన్మోహన్‌రెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, కేఎం రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా గుండ్లపోచంపల్లి

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్–1 మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని అందుకు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కేవీ రెడ్డి నగర్, కండ్లకోయ గ్రామాల్లోని పలు వార్డుల్లో రూ.4.45 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, వైకుంఠధామం, వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డితో కలిపి మంత్రి ఆదివారం ప్రారంభించారు. కండ్లకోయలో బస్తీ దవాఖానాను డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్లపోచంపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కృషి చేస్తున్నారని అందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు వీణా సురేందర్, హంసరాణి, బాలరాజ్, పెంటయ్య, రజిత వెంకటేశ్, మున్సిపల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు. మంత్రి మల్లారెడ్డి పర్యటన సందర్భంగా కండ్లకోయలో బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అర్ధరాత్రి కాంగ్రెస్ కార్యకర్తలు చించివేశారు. మంత్రికి స్వాగతం పలుకుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ వైస్ చైర్మన్ లు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కాంగ్రెస్ శ్రేణులు చించివేశారని బీఆర్ఎస్ నాయకులు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాలను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

నేటి నుంచి 'ఉన్నతి'పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి



సాక్షి,మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ నెల 21నుంచి 23 వరకు, అలాగే, 29 నుంచి సబ్జెక్టుల ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి తెలిపారు. ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ఆరు నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు అభ్యసనా అభివృద్ధి కోసం చేపట్టిన 'ఉన్నతి' కార్యక్రమం నిర్వహణపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణ తరగతులు కొనసాగుతాయన్నారు. ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. ఇప్పటికే జిల్లా నుంచి రిసోర్స్ పర్సన్‌లుగా శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను నిర్వహిస్తారన్నారు. ఈనెల 29 నుంచి సబ్జెక్టు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని శిక్షణ కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ప్రాథమిక స్థాయిలో 'తొలిమెట్టు' కార్యక్రమం ద్వారా భాష సామర్థ్యాలు, గణిత సామర్థ్యాలపై ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో సామర్థ్యాల సాధనకు ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా అమలు చేస్తున్నట్లు విజయకుమారి తెలిపారు. ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల్లో కూడా అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడం కోసం ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమమే 'ఉన్నతి' అని ఆమె వివరించారు.

నేడు విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్



సాక్షి,మేడ్చల్ జిల్లా: విద్యారంగ సమస్యలతోపాటు పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మేడ్చల్ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రాథోడ్ సంతోష్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో గురుకులాలు, మోడల్ స్కూళ్లలో సమస్యలు పేరుకుపోయాయన్నారు. మెస్ బిల్లులను విడుదల చేయాలని ,యూనివర్సిటీల్లో పెంచిన ఫీజులను తగ్గించాలన్నారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో మూడు రోజు పాటు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నిర్వహించిన అధ్యయన యాత్రలో అనేక సమస్యలను గుర్తించామన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందడం లేదని, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సరిపడా కూరగాయలు, గుడ్లు, పండ్లు ఇవ్వడం లేదన్నారు. మన బస్తీ,మన ఊరు, మనబడి కింద విద్యాసంస్థల్లో చేపట్టిన అభివృద్ధి ,మరమ్మతు, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ చేపట్టిన చలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు.

కమనీయం.. గోదా కల్యాణం



గోదా కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

ఘట్‌కేసర్: ఎదులాబాద్‌లో శ్రీ గోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం గోదా దేవి కల్యాణం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. మంత్రి సతీమణి, కుమారుడు భద్రారెడ్డి, కోడలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పురుషోత్తమాచార్యులు, లక్ష్మణాచార్యులు, మల్కాజిగిరి ఏసీపీ నరేష్‌రెడ్డి, సర్పంచ్ కాలేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే చోరీల నియంత్రణ



మాట్లాడుతున్న సీఐ వెంకటయ్య

కీసర: నగర శివారు ప్రాంతాల్లో జరుగుతున్న దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కీసర సీఐ వెంకటయ్య అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీలోని నేతాజీనగర్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దొంగతనాల నివారణపై కాలనీ వాసులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ దొంగతనాల నివారణ పోలీసులకు ప్రజల సహకారం తప్పనిసరి అన్నారు. కాలనీల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఊర్లకు వెళ్లే సమయంలో ఇంట్లో విలువైన వస్తువులు, నగదు ఉంచకుండా జాగ్రత్త పడాలన్నారు. స్థానిక పోలీస్ సిబ్బందికి, మొబైల్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. తమ పెట్రోలింగ్ వాహనాల గస్తీని పెంచడంతో పాటు, తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీసీకెమెరాల ఏర్పాటుకు మున్సిపాలిటీ తరపున సహాయ సహకారాలు అందిస్తామని చైర్మన్ చంద్రారెడ్డి తెలిపారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, ఎస్.ఐ హరిప్రసాద్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టణంలో మంత్రి పర్యటన

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలో సోమవారం మంత్రి మల్లారెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ వార్డులలో అభివృద్ధి పనులను ప్రారంచనున్నట్లు పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి విష్ణుచారి తెలిపారు. 3వ వార్డులో ఎస్టీ హాస్టల్ వరకు నూతన బస్సును మంత్రి ప్రారంభిస్తారని కౌన్సిలర్ దేవరాజు తెలిపారు.

నేడు కీసర పాస్టర్స్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు

కీసర: కీసర ఏరియా పాస్టర్స్ అసోసియేషన్ (కాపరి)10 వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం అహ్మద్‌గూడలోని పాస్టర్ పాల్‌డేవిడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బేతేల్ మిరాకిల్ చర్చ్‌లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్(కాపరి) అధ్యక్షుడు రేవ.ఆర్.కె. గాబ్రియల్, ప్రధాన కార్యదర్శి పాల్‌డేవిడ్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్లు కౌకుట్లచంద్రారెడ్డి, వసుపతి ప్రణీతా, కౌన్సిలర్లు, సీఐ వెంకటయ్య హాజరుకానున్నట్లు తెలిపారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి



విగ్రహాలను ఆవిష్కరిస్తున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్‌రూరల్: యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలని వారి ఆశయసాధనకు కృషి చేయాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలం, ఘనాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను ఆదివారం మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి వారి ఆశయ సాధనకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్‌యాదవ్, ఎంపీపీ రజిత రాజ మల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయానంద్‌రెడ్డి,, ఉపసర్పంచ్ నారాయణ, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఎల్ఎస్ఎస్ అధ్యక్షులు ధన్‌రాజ్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

గద్దర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



జవహర్‌నగర్: ప్రజా యుద్ధ నౌక, ప్రజా గాయకుడు గద్దర్ ఆశయ సాధనకు కృషి చేయాలని న్యూ అంబేడ్కర్‌నగర్ కాలనీవాసులు అన్నారు. ఆదివారం న్యూ అంబేడ్కర్ నగర్‌లో కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గద్దర్ సంస్మరణ సభలో ఆయనకు ఘనం నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కవి, గాయకులు కానుగంటి కలం వెంకటేష్ కళాబృందం ఆట, పాటలతో ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో కాలనీవాసులు, కవులు, కళాకారులు, పాల్గొన్నారు.

రహదారి మరమ్మతు పనులు ప్రారంభం



రాంపల్లి–చర్లపల్లి రహదారి మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి–చర్లపల్లి రహదారికి రెడిమిక్స్ కంపెనీల సహకారంతో రూ.కోటితో మరమ్మతులు చేపట్టనున్నట్లు మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం రాంపల్లి–చర్లపల్లి రహదారి మరమ్మతు పనులను మున్సిపల్ చైర్మన్ కౌకుట్లచంద్రారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో, మున్సిపాలిటీల్లో నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో రాంపల్లి– చర్లపల్లి రహదారి మరమ్మతు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ నాగేష్‌గౌడ్ , రాంపల్లిమాజీ సర్పంచ్ అరిగేరాములు, నేతలు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం



బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

జవహర్‌నగర్: ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని మంత్రి మల్లా రెడ్డి అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 100 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేష్, నర్సింహయాదవ్, శ్రీలత, కేతమ్మ, వర్షిత, బబ్లూ, నితిన్ ముదిరాజ్, తిరుపతి, భూషన్, శంకర్, అజయ్, కార్తీక్, రాజ్‌కుమార్, రాఘవరెడ్డి, తరుణ్, చందు, అనిల్, సాయికుమార్, మహేష్, సూరజ్, రోహిత్, గణేష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బంగారు మైసమ్మ ఉత్సవాలు



కీసర: కీసరలోని బంగారుమైసమ్మ దేవాలయం పెద్ద పండుగ మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ఆదివారం తెల్లవారు జామునుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు .సర్పంచ్ నాయకపు మాధురివెంకటేష్ వైస్ ఎంపీపీ జె.సత్తిరెడ్డి, ,ఎంపీటీసీ సభ్యుడు టి.నారాయణ, మాజీ ఎంపీటీసీసభ్యుడు బెలిదేరమేష్‌గుప్తా, కాంగ్రెస్‌నేత రామిడి స్వప్న విజయ్‌రెడ్డి, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

ఘట్‌కేసర్: గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను ఘట్‌కేసర్ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. సీఐ మహేందర్‌రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక యంనంపేట్ చౌరస్తాలో శనివారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా భద్రాచలం పట్టణానికి చెందిన ఎతలపాక వరప్రసాద్, జనోవత్ వంశీ, కాటపల్లి శ్యామ్‌కుమార్ రాంపల్లి, ఆర్ఎల్‌నగర్ నివాసం ఉంటూ భద్రాచలం నుంచి గంజాయిని అక్రమంగా తీసుకొచ్చి హైద్రాబాద్ పరిసర ప్రాంతాల్లోని కళాశాల విద్యార్థులకు విక్రస్తున్నట్లు వెలుగులోకి వచ్చిందన్నారు. వీరి నుంచి మూడు సెల్ ఫోన్లు, 11 కిలోల గంజాయి తదితరాలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘరానా దొంగల అరెస్ట్



పోలీసుల అదుపులో నిందితులు

కీసర: తాళాలు వేసి ఉన్న ఇళ్లు, దుకాణాల్లో చోరీకి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను కీసర పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కీసర సీఐ వెంకటయ్య కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాజస్థాన్ రాష్ట్రం పాలిజిల్లాకు చెందిన గోపాల్‌సింగ్‌చౌహాన్, గణేష్‌సింగ్, మల్లారం మకరం నగరానికి వలస వచ్చి జవహర్‌నగర్ బాలాజీనగర్‌లోని ఓ మిఠాయి దుకాణంలో కార్మికులుగా పని చేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడిన వీరికి స్వీట్‌హౌజ్‌లో పనిచేస్తే వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో ముగ్గురు కలిసి తాళం వేసి ఉన్న ఇళ్లు దుకాణాలను టార్గెట్ చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. ఈనెల 14న కీసరలోని షిరిడిసాయి వైన్స్ షట్టర్ తాళాలు పగలగొట్టి రూ 12 వేల నగదు, మద్యం సీసాలు ఎత్తుకెళ్లారు. అదే రోజు బండ్లగూడలోని ఒక పాన్‌షాప్, స్టేషనరీ దుకాణంలో తాళాలు పగులగొట్టి నగదు, వస్తువులు ఎత్తుకెళ్లారు. దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి మద్యం సీసాలు, పొగాకు ఉత్పత్తులతో పాటు, రూ 12 వేల నగదు, బైక్ తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



దమ్మాయిగూడలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు.



కీసరలో...

కీసర: మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీతోపాటు, మండల కేంద్రమైన కీసరలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. కీసర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కందాడి శివరాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పలువురు పూల మాలలువేసి నివాళులర్పించారు. ప్రధాన మంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముప్పరామరావు, నేతలు సామల శ్రీనివాస్ రెడ్డి, సోమేష్, జూపల్లి శోభారాణి, సంజీవరెడ్డి, శ్రీనివాస్, మెర్గునునితా, ప్రసాద్, కృష్ణారెడ్డి, లక్ష్మీ, జనార్ధన్, వెంకటేష్, యాదగిరి, విజయ్‌రెడ్డి, టి. అభిలాష్, నల్ల మధుసూధన్‌రెడ్డి, జూపల్లి రవీందర్, సత్తిరెడ్డి, ముద్దం మల్లేష్, చర్లపల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో..

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని మేడ్చల్ లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో కాంగ్రెస్ జెండా దిమ్మె వద్ద రాజీవ్ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని డబీల్‌పూర్, శ్రీరంగవరం, గిర్మాపూర్ అత్వెల్లి, తదితర గ్రామాలలో జయంతి వేడుకలు నిర్వహించారు.

శామీర్‌పేట్‌లో..

మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం తూంకుంట మున్సిపాలిటీ పరిధి, దేవరయాంజాల్ లో మున్సిపాలిటీ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మూడుచింతలపల్లి జెడ్పీటీసీ హరివర్ధన్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో...



దేవరయాంజాల్‌లో...